# ధాన్యమాలి

లల్లాదేవి

**ఆమె గంధర్వ కాంత! అపురూప రూపసి! రాజీవ పత్రాల వంటి నేత్రాలు విధాత ఆమెకిచ్చిన అద్భుతమైన వరం. మందారాలను చిదిమినట్లుండే చెక్కిళ్ళు! పగడాల కాంతుల్ని ప్రసరించే శరీర కాంతి!**

పెదవులు పద్మరాగాల వలె శోభిల్లుతున్నాయి.

మండోదరీ మనోవల్లభుడైన లంకేశ్వరుని అంతఃపురంలో ఆమె తిరుగాడుతున్న మెరుపు తీగ! ఆతడు గంధర్వుల మీద ప్రతిష్ఠాకరమైన యుద్ధాన్ని కొనసాగించినాడు. విద్వేషాగ్ని రగులగా విజయం లభించేవరకు రణోద్యమాన్ని కొనసాగించినాడు లంకాధిపతి.

ఆ మంటలు బహుకాలం చల్లారలేదు.

రావణుడంటే ఆతడొక ఉద్యమమే! వేదవిహితమైన జీవన మార్గం ఒక్కటే సర్వజనులకూ దిక్కు అన్న వివాదాన్ని కాదని తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్న వీరపురుషుడు.


ఆ ఉద్యమం కోసం తనదయిన సర్వశక్తినీ, సర్వ కాలాన్ని, సమస్తమైన మేధాసంపత్తిని అంకితమిచ్చి పోరాడినాడు. అలా కొనసాగించిన ఉద్యమంలో గంధర్వులతో పోరాటం ఒక అధ్యాయమై నిలిచిపోయింది.

ఆతని సోదరి అయిన శూర్పణఖ గాంధర్వుల ఇంటి కోడలు! ఆమె భర్తకు సమీప బంధువు ధాన్యమాలి!

అతి సుకుమారి! ఆమె సుందరతరమైన శరీర కాంతి గంధర్వ యువకుల మనసులను పట్టి లాగుతోంది. ఆమె కంఠాన్ని సవరిస్తే రుద్రవీణలు వేదాన్ని వినదించినట్లే అవుతుంది.

ఆమె ఎలకోయిల! గళం సవరిస్తే గంధర్వ గానమే!

యుద్ధ సమాయత్తుడై వస్తున్న రావణునికి ఒంటరి పాటున ధాన్యమాలి పాడుకుంటున్న పాట విన్పించింది.



ఆకర్షితుడై ఆ వంకకు తరలివచ్చినాడు పౌలస్త్యుడు.

"సుందరీ! నీవెవరు? నీ అందచందాలు ఈ రావణుని మన్ననలు పొందుతున్నాయి. నీ గాత్ర మాధుర్యం లలిత కళాకోవిదుడనయిన నా గుండెను తట్టి పిలిచింది.

సుకుమారీ! నిన్ను నేను ప్రేమించాను. ఈ క్షణమే నిన్ను నా కామినిగా స్వీకరిస్తున్నాను" అంటూ ప్రకటించినాడు.

ఆ మాటలకు ధాన్యమాలి మధుర మందహాసం చేసింది. ఆమె పద్మరాగ వర్ణం పెదవులు అందంగా వొంపులు తిరిగితే రావణుని ముఖంమీద మెరుపులు మెరిసినట్టుగా అయింది.

ప్రాంత దేశాలన్ని విద్యుత్కాంతితో తరలించినాయి.

"మండోదరీ మనోనాయకా! నేను గంధర్వ కాంతను. నీ సహోదరి అయిన శూర్పనఖను పెళ్ళాడిన గంధర్వుని సోదరిని. ఆ సంగతి తెలిసే నీవు నాతో చతురోక్తులాడుతున్నావా?" అంటూ ఎదురుప్రశ్న వేసింది ధాన్యమాలి.

"ఓహో! కావలసినదానివే! ఈ లంకాధినాథుని మరదలివైనందున నీ బ్రతుకే ధన్యమయింది కదా! నన్ను కామిస్తే నీ చరిత్ర పునీతమవుతుంది. రావే ప్రేయసీ!" అంటూ ఆమె పాణిపల్లవాలను పట్టి తన వైపుగా సమాకర్షించినాడు దశకంధరుడు.

కనుబొమ్మలు అందంగా విరచింది ధాన్యమాలి. ఇంద్రధనుస్సులు తొంగి చూచినాయి. సుతారంగా

చేయి విడిపించుకుంది.

"లోకనాయకా! నీవు త్రిలోక భయంకరుడివైన వీరుడవే! అందునుంచి రాజులు నీకు లొంగిపోతారు. కాని రాజులు దాసోహమన్నంత తేలికగా రమణులు వశపడరు కదా!

ఆనాడు రంభా సంయోగానికి ఆడంబరం చేసి అప్రతిష్ఠ తెచ్చిపెట్టుకున్నావు. మళ్ళీ అదేపని చేయబోతున్నావు. జరిగిన అవాంఛితమే మళ్ళీ జరుగుతుంది. నీ ఔద్ధత్యం నాకు తెలియంది కాదు. నీమీద నాకు ప్రేమ లేకపోలేదు.

కాని రాక్షసపద్ధతిలో తక్షణం నిన్ను కామించేందుకు మాత్రం సిద్ధంగా లేను" అంటూ బదులు చెప్పింది ధాన్యమాలి!

"సుందరీ! ఈ రావణుని స్పర్శా సుఖాన్ని అందుకోలేకపోవడం నీ దురదృష్టం. ఎంత సమయం కావాలో చెప్పు. ప్రస్తుతం నేను యుద్ధ కార్యాలలో తీరిక లేకుండా వున్నాను. కాలహరణం చేయలేను. నన్ను ప్రేమించావన్నావు కాబట్టి నిన్ను బలాత్కరించను" అన్నాడు దశకంధరుడు.

"ధన్యురాలిని. వెళ్ళిరావోయి రావణా! యుద్ధం పరిసమాప్తమయ్యాక నీవు విజయుడవైతే నీతో పాటుగా నేను లంకానగరానికి వస్తాను. నీ అంతఃపురానికి ఆభరణంలా నిలిచిపోవాలన్నదే నా ఆకాంక్ష" అన్నదామె.

ఒక వంక యుద్ధ సమారంభ సంరంభం వినిపిస్తోంది. కైకసీ తనూభవుడు కార్యవ్యగ్రుడై హుటాహుటిన ఆ చోటు వదిలివెళ్ళిపోయినాడు.

** ** **

ఆ లంక స్వర్ణమయి. ద్రవిడ మృగేంద్రాలు యుద్ధమనే ఆకలితో నోరు తెరచి ఆవులించే సింహాలయం. హిమావర్తము, బ్రహ్మావర్తము, ఆర్యావర్తము అని పిలువబడుతున్న ముల్లోకాలలోని వీరులెవరికి కన్నెత్తి చూడ రానిది.

## తెగిన తీగ

తాళం బిగించిన గది గోడల మధ్య
మళ్ళీ మళ్ళీ మోగుతున్న టెలిఫోనులా
మౌఢ్యాంధకారం అలముకొన్న దేశంలో
చెరసాలలో మగ్గుతున్న విప్లవ సూర్యునిలా
చవకబారు జనానికి హితంకాని
సన్నిహితం కాని శాస్త్రీయ సంగీతంలా
రాజకీయరంగానికి దూరమైన
మేధావి మేల్తరమైన యోచనలా
లిపి తప్ప అర్థం సరిగా తెలీని భాషలో
రోగిని చేదు మాత్ర మింగమనే వైద్యుని
ఘోషలా
చిక్కుపడ్డ దారంలా
అందీ అందనంత దూరంలో
అరణ్య రోదనం చేస్తున్న నేను ఆధునిక
కవితను
ఋతుస్నాత కాని అందమైన వనితను!

—పైడిపాల

రావణ ఆవాసమైన నగరి ప్రాకార కుడ్యాలు కూడా స్వర్ణమయంగా కనిపిస్తున్నాయి. బురుజులకు నవరత్నాలను పొదిగి అందంగా తీర్చిదిద్దినారు.

ఆ నగరిలో అంతఃపుర ద్వారాల ఆవల ఏకాంత శయన మందిరంలో కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తోంది ధాన్యమాలి! తనవాడయిన పురుషుడు ఎంతకూ రాడేమి—?

కంటివాకిట చూపుల దీపాలు వెలిగించుకుని ఎదురు చూస్తోంది . రవి చంద్రుల దివారాత్రాల దోబూచులాటలో పక్షాలు, మాసాలు అలా దొర్లి దొర్లిపోతున్నాయి. కాని ఆ పురుషుడింకా రాడు.

అలా ఎంతకాలమో ఎదురుచూచింది ధాన్యమాలి!

ఎట్టకేలకు ఒక ప్రొద్దు ప్రాణ విభుడు కావలసిన పురుషుడు పరాయివానిలా వచ్చి కట్టెదుట నిలిచినాడు.

సంభ్రమంతో ఎదురువెళ్ళి అతనికి స్వాగతం చెప్పింది ధాన్యమాలి. హారతులిచ్చింది.

"స్వాగతం లంకేశ్వరా! ఇంత కాలానికి ఈ గంధర్వ కాంతపై దయకలిగిందా నీకు—? మృగేంద్రునిలా ముల్లోకాలను గడగడలాడించినావు. లంకను పాలించే ప్రభువు పరాజయమెరుగని మగవాడని పేరు తెచ్చుకున్నావు. మదవతీ మనోహారివయినావు.

ఆనాడు నన్ను కామించానని నా తనువు వంక ఆశాపూర్ణంగా చూచినావు. వాస్తవానికి నేనే నిన్ను అధికాధికంగా ప్రేమించాను. అందుకే గంధర్వ విజయం తరువాత నా అంతట నేనుగా నిన్ను వెదుకుతూ వచ్చాను. ఈ అంతఃపురంలో నాకు చోటు కల్పించి మేలు చేసినావు. ఆశ కల్పించినావు.


కాని ఒక్కనాడయినా ఈ వంకకు కన్నెత్తి చూచినావా నీవు? ఈ మగువ మనసు చదువలేకపోయినావు కదయ్యా! మండోదరీ మనోహరా! మంచిదే! ఈ ప్రొద్దుకయినా విచ్చేసినావు.

దయచేయవయ్యా! నా తనువల్లరిని ఆశ్రయించిన అందాలన్నీ నీవి. నేను నేర్చిన గంధర్వగానం ఇంక నిన్ను కీర్తించడానికే అంకితం చేస్తాను!" అంటూ స్వాగతం పలికిందామె.

రాసిపోసిన మినుముల కుప్పలా వున్న మంగళ మూర్తి ఎదురదరపోసం కావించినాడు.

"వాచాలిని! అద్భుతంగా ప్రసంగించినావు. ఆనాడు నిన్ను కామించగా రంభా సం సమయంలో జరిగిన

బహుమతి పొందిన కార్టూన్ స్ట్రిప్





## తాళ్ళపాక అన్నమయ్య

పద కవితా పితామహుడు
పంచమాగమ సార్వభౌముడు
అనంత వేదాంతాన్ని
ఆత్మానుభూతితో మేళవించిన
తాళ్ళపాక అన్నమయ్య !

జీవితమే తపముగ నెంచి
అనన్య భక్తి రచనా శక్తితో
పండిత పామర జనాళ్ని
సమంగా రంజింప చేసిన
సంగీత శాస్త్ర పారంగతుడు !

తెలుగువారి
కీర్తి ప్రతిష్ఠలను
దశదిశల వ్యాపింప చేసి
తెలుగు నుడికారానికి
మమకారం పెంచినట్టి
హరి కీర్తనా చార్యుడు
తాళ్ళపాక అన్నమయ్య !

—కె.వి. శివరామకృష్ణ

అవమానాన్ని గుర్తుకుతెచ్చి నా గుండెను గాయపరచి నావు. ప్రతీకార వాంఛతోనే నిన్ను నేను ఈ నగరిలోని అభ్యంతర మందిరాలకు చేర్పించినాను. ఆనాడు ఈ లంకేశ్వరుని వాంఛను తిరస్కరించినదానికి ప్రతిఫలంగా నీవు బ్రతికినంత కాలం వగచి వగచి కృంగి కృశించి నశించాలి! అదీ నా సమక్షంలోనే!

అందు నిమిత్తమే నీకు ఈ అంతఃపుర ఆవాసం కల్పించాను'' అన్నాడు వైశ్రవసుడు.

ధాన్యమాలి వెరగుపాటున బొమ్మలా అయి పోయింది. కనుల నీరు చిప్పిల్లి పగడాల చెక్కిళ్ళపై జాలువారింది. ఆమె అంతర్యం కల్లోలిత సాగరంలా అయింది.

చిత్తరువులా అయిపోయిన ఆమె బాధా పరిపూర్ణ మయిన సంభ్రమాన్ని చూచి లంకేశుడు చల్లారిన గుండె మంటతో అట్టహాసంగా నవ్వసాగినాడు.

''రావణా! ఆనాడు నేను నీ అర్ధాంగిని కాదు కదా. అందుకే శారీరకమైన అనుభవాలను త్రోసిపుచ్చాను. ఆ కారణంగా నన్నిలా హింసించడం నీకు భావ్యం కాదు. ఆడదాని ఉసురు ఆరని గుండె మంట అవుతుంది. మహావీరుడవని మనసుపడ్డ మగువను నేను. అన్యాయం చెయ్యకు.

ఆడదాని జీవితంలో మాతృత్వం తాలూకు ఆకాంక్ష మహత్తరమయినది. నీవల్ల తల్లిని కావాలని ఎదురుచూచే నా కోరికను మన్నించు. ఇలా క్రూరంగా తిరస్క రించకు'' అంటూ లంకాపతి పాదాలంటి బ్రతిమాలు కుంది ధాన్యమాలి.

''గాంధర్వ సుందరీ! ఇప్పుడు నీవు ఎంత విలపించినా ప్రయోజనం శూన్యమే! నేను కామించిన క్షణాన నీ శరీరాన్ని నాకు సమర్పించుకుని వుంటే ధన్యురాలవు అయేదానవు. ఆ అవకాశాన్ని చేజేతులా చేజార్చు కున్నావు. ఆ ఆశలు అంతటితో ముగిసినాయి. ఇప్పుడు నీవు కన్నీరు మున్నీరుగా విలపించినా ప్రయోజనం రవంతయినా కలుగదు.

రావణుని హృదయం వజ్రపుతునక అని తెలుసుకో ఒక ఆడదాని కన్నీరు వజ్రాన్ని కరిగించగలదా పిచ్చి దానా? త్రిలోక భయంకరుడయిన ఈ లంకేశ్వరుని కౌగిలింతలు ఇంక నీకెన్నటికీ లభించవు. నా అంకపీఠిక మీదికి ఇంక నీవెన్నటికీ చేరలేవు.

అదలా వుంచు! నన్ను ప్రేమించి నా కోసం బ్రతుకంతా ముడుపు కట్టినావు. అందునుంచి తల్లివి అయే అవకాశం దయచేస్తాను'' అన్నాడు రావణుడు.

ధాన్యమాలి నివ్వెరపోయింది.

''ఓయీ! నీవెంత తంత్రవాదివి అయినా, రసవాదివి అయినా నన్ను తాకకుండానే తల్లిని చేయగలవా? అదెలా సాధ్యం'' అని అడిగింది ధాన్యమాలి.

చీకటి గుంపులు తారాడుతున్న ఆకాశంలో చంద్రో దయమైన విధంగా నవ్వాడు రావణుడు. అతని దంత కాంతులు లంకానగర మంతా వెన్నెలలా పరుచు కున్నాయి.

''నేను మహా పురుషుడనని నీవే అన్నావు కదా! నాకు అసాధ్యమయిన దేమున్నది? నిన్ను తాకకుండానే తల్లిని చేయగలను. ఈ రావణుడు రసవాద విద్యలో ఎంతటి కళాప్రపూర్ణుడయిందీ లోకానికి చాటదలిచినాను.

అందుకు నీవు సిద్ధపడాలి. నీవు ప్రకటించే విధి నిషేధాలతో, ఇష్టాఇష్టాలతో ప్రమేయం లేకుండా నేను ఈ నిర్ణయం తీసుకున్నాను'' అన్నాడతను.

నిస్పృహాయురాలయిన గంధర్వ కాంత చెమ్మగిల్లిన కన్నులతో తల దింపుకుంది. 'ముల్లోకాలను జయించిన ఈ మహనీయునికి ఆడదానిపై గౌరవం లేదేమిటి?'' అని తనలో తాను గొణుక్కుంది.

రావణుడు బ్రహ్మావర్తం, హిమావర్తం, ఆర్యావర్తం, దక్షిణావర్తం, నాగలోకం సముద్ర మధ్యభాముల నుంచి రసవాదులందరిని రావించాడు. తన తాతగారయిన సుమాలి ఒక మహదాశయం కోసం జాతి సంకీర్ణత వల్ల అద్భుత శక్తిశాలి అయిన తాను ఉద్భవించేలా చేశాడు.

అంతకన్నా మరొక అడుగు ముందుకువేసి పరమా ద్భుతమయిన మరో ప్రయోగాన్ని సంకల్పించినాడు రావణుడు.

స్త్రీ పురుషుల శారీరకమయిన సంయోగం లేకుం డానే మహా పురుషులను సృష్టించే ప్రయోగమది.

వేదవిహితమయిన జీవనమార్గాన్ని అభిలషించే మునిజనులలో అద్భుత శక్తి సంపన్నులు కొందరున్నారు. అటువంటివారిలో విశ్రవసు ఒకరు. అతణ్ణే అర్థించి కైకసి కడుపు పండించాడు సుమాలి.

ఫలితంగా రావణ కుంభకర్ణుల వంటి మహా శక్తి సంపన్నులు సృష్టిచేయబడినారు.

ఇప్పుడు మునిజనులంతా లంకాపతి మీద వైరాన్ని పాటిస్తున్నారు. తాను అనుచరుల ద్వారా వారి వేదవిహిత కర్మలకు విఘ్నం కలిగించడమే అందుకు కారణం.

అందునుంచి సంకీర్ణ మహా పురుషులు స్వక్షేత్రాలలో ఉద్భవించేందుకు వారు సహకరించరు. బీజాలను సహృదయంతో సమర్పించరు.

ఆ నిమిత్తం మహా శక్తిశాలురయిన మౌని జనులను బంధించి వారి నుంచి క్షేత్రోచితమైన అగ్ని బిందువు లను సమీకరించినాడు.

కృత్రిమ ప్రయోగాల ద్వారా వాటిని సుక్షేత్రాలలోకి నిక్షేపం చేయించి మహాశక్తిసంపన్నులు అవతరించ డానికి కృషిచేయడం ప్రారంభించాడు.

ఆ ప్రయత్నంలో ఒక భాగంగా ధాన్యమాలిని

ఎన్నుకున్నాడు. ఆమె ఇంతకాలంగా తన అంతఃపురంలో వున్నా కన్యగానే మిగిలిపోయింది.

అది సుక్షేత్రంగా నిర్ణయించినాడు లంకాపతి.

ఆమెను సుమవతి అయిన తొమ్మిదవ ప్రొద్దు కడుపు కోసి క్షత్రమంగా తను సమీకరించిన అగ్ని బిందువులను ఆమె గర్భాశయంలో నిక్షేపం చేయించినాడు.

రసవేత్తలు పరమాద్భుతమయిన ఆ శస్త్రచికిత్సను జరిపించారు. తాతగారిని మించిన వాడనిపించుకునేందుకు రావణుడు దగ్గరుండి ఈ ప్రయోగాన్ని జరిపించాడు.

ఫలితంగా ధాన్యమాలికి సర్వ దస్యుజాతి లక్షణ సంపన్నుడయిన "మహాబలి" ఉదయించినాడు. రావణుని ప్రయోగం ఫలించింది. కాని గంధర్వ కాంత రావణుని స్పర్శాసుఖం కోసం పరితపిస్తూనే వుంది.


అతని అంకపీఠాన్ని ఏలుకోవాలన్న ఆమె చిరకాల వాంఛితం ఈడేరనే లేదు. అతని బాహు బంధాలలో ఊపిరి ఆగిపోవాలన్న అభిలాష అలాగే మిగిలిపోయింది.

మహాబలుడు అమిత శక్తి సంపన్నుడయినాడు. రావణుని ఆశాకిరణమయినాడు. ఆ స్థితిలో కాకుత్స్థ వంశ పుంగవుని ఇల్లాలిని అపహరించి తెచ్చాడు లంకేశ్వరుడు

మైథిలిని అశోకవనంలో బంధించాడు. ఆమెను సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధంగా నిర్బంధించేందుకు, స్వాధీనపరచుకునేందుకు అశోకవనానికి వెళ్ళినాడని తెలియగానే వెనువెంట పరుగులు తీసింది ధాన్యమాలి.

లంకేశ్వరుడు కాకుత్స్థ పురుష పుంగవుని ఇంటి ఇల్లాలిని ఒంటరిపాటున బంధించి మాటలతో చిత్రహింసలు చేయడం సహించలేకపోయిందామె.

"ఓయీ జగద్విజేతా! నీపై మరులుకొని వున్న నన్ను జీవితకాలం శిక్ష విధించి అంతఃపురంలో బంధించినావు. నిన్ను కన్నెత్తిచూడని, నీతో పన్నెత్తి మాట్లాడని మగనాలిని మాటలతో బలాత్కరిస్తున్నావు.




ద్రావిడ సింహాళయమయిన ఈ లంకానగరానికి అధినాథుడవు. ముల్లోకాలలో ప్రతిష్ఠ సాధించినవాడవు కదా! మిథిలానాథుని తనూభవను ఎందుకలా అవమానిస్తావు?

ఆమె నాకన్నా సుందరి కాదు కదా! మగవానికి వలచిన వనితతోనే సమస్త సుఖాలు లభ్యమవుతాయి. మర్యాదగా ఆమెను తీసుకువెళ్ళి రాఘవేంద్రునికి అప్పగించు. ఎందుకోసమైతే నేను జీవితమంతా ఎదురు చూస్తున్నానో ఆ వరాన్ని నాకు ప్రసాదించు" అంటూ అత్యాచారాన్ని అడ్డుకుందామె.

దశకంధరుని మీద ఆ మాటలు మంత్రాల్లా పని చేశాయి. త్రిలోక భయంకరుడైన తన బలహీనతల గురించి మాట్లాడగలిగిన స్త్రీ ధాన్యమాలి.

ఆమెను శిక్షించవచ్చు. హింసించవచ్చు. లేదా ఆమె అడిగిన వరాన్ని అందించనూ వచ్చు. ఏ పని చేయాలన్నా అతనికి లిప్తపాటు! కాని ఆమె కంఠాన్ని నరికివేసినా, కౌగలింతలలోకి ఆకర్షించినా అది అతని ఆశయానికి భంగమే అవుతుంది. అందు మంచి ఏమీ చేయలేకపోయినాడు.

ఆమె జీవితకాలమంతా వ్యథాపూర్ణంగా తన ఎదుట పడివుండాలని అత డాశించాడు. అది ఆమె చూపిన తిరస్కార భావానికి తగిన శిక్ష అనుకున్నాడు. క్రమంగా అది తనకు కూడా శిక్ష అవుతోంది.

ఆతని మనోమయ ప్రపంచంలో ఆడదాని పట్ల కలిగిన అభిప్రాయాలను బాహాటంగా బయటపెట్టగలిగిన ధాన్యమాలికి బదులాడలేకపోయినాడు.

ఆమెను అనుసరించి అక్కడనుంచి కదలిపోయినాడు.


రెండాయనాలు గతించకుండానే లంకా నగరాన్ని యుద్ధ జ్వాలలు ముట్టడించినాయి. కోదండధారి అయిన కౌసల్యానందనుడు వానరశ్రేణితో కదలివచ్చాడు.

రావణుని రాణువ సంక్షుభితమయింది. అందాకా లంకాధినాథుడు త్రిలోక భయంకరుడు. అతని కెదురాడినవారు లేరు. ఎదురుపడినవారూ లేరు.

స్వర్ణమయి అయిన లంకానగరం పేరు వింటేనే మాతృకోశంలోని పిండాలు సైతం దూసుకుపడతాయి. అటువంటి లంకా నగరానికి వారధి నిర్మించి మిగిలిన ప్రపంచంతో కలిపేశాడు రాఘవుడు.

రాకపోకలు కష్టసాధ్యమయిన కారణంగా లంకాపురి గురించి ఎన్నో భయంకర వార్తలు ప్రచారమయినాయి. రాజనీతి కోవిదుడయిన రాఘవుడు ఇప్పుడా నగరాన్ని సర్వులూ సందర్శించగలిగిన యాత్రాస్థలిలా మార్చివేశాడు. సముద్ర తీరాన్ని రణస్థలి చేశాడు. వానర భల్లూకాలు చేస్తున్న నినాదాలు సముద్ర ఘోషను

బహుమతి పొందిన కార్టూన్ స్ట్రిప్



వినిపించకుండా చేస్తున్నాయి.

తుది క్షణాలు సమీపించగా దస్యు ప్రజాపతికి అతి సహజంగా తనలోని బలహీనతలన్నీ జ్ఞాపకం రాసాగాయి. ఉద్ధతి నడిచినంత కాలం అతనికి తన ఔన్నత్యాలు, విలక్షణతలు, మహనీయ శక్తులు మాత్రమే జ్ఞాపకం వున్నాయి.

ఇప్పుడు కాలం ఎదురు నడుస్తోంది. అందునుంచి తన మనోలోకం నుంచి వికృత రూపాలు పైకి తేలుతున్నాయి. అవే అతని దుర్నిమిత్తాలు!

అటువంటి స్థితిలో తన ఔన్నత్యాన్ని గర్హిస్తూ ఎవరైనా మాట్లాడితే వినాలని రావణునికి అన్పించింది. ఆ విచిత్ర మానసిక సంక్షోభాన్ని తట్టుకునేందుకు బహుకాలంగా మూసివుంటున్న అంతఃపుర ద్వారాలు తెరచి ధాన్యమాలి శయన మందిరంలోకి ప్రవేశించాడు రక్షోనాథుడు.

"స్వాగతం లంకేశ్వరా!" అన్నది ధాన్యమాలి. నీరాజనాలిచ్చి నిలువుకన్నులతో ప్రియతముని చూచుకుంది.

"నా తనూభవుడయిన అక్ష కుమారుడు హనుమంతుని ముష్టిఘాతానికి తనువు చాలించినాడు. నా, ప్రియ తనూభవుడు, నా తరువాత నా అంతటివాడు, దేవేంద్రుని జయించినవాడు, నా తదనంతరం ఎంతో ప్రతిష్ఠాకరంగా లంకను పాలించవలసినవాడు, నా ప్రాణంలో ప్రాణం నా మేఘనాథుడు సముద్ర తీరాన సైకత వేదికల మీద చైతన్య విహీనంగా శయనించినాడు.

నేను ఏమవుతానన్న అంశాన్ని అలా వుంచి, ఈ స్వర్ణ వినిర్మితమయిన లంకానగరం, దస్యుల ప్రతిష్ఠ ఏమవుతుందన్న సందేహం గుండెను పిండుతోంది.

> **కలిమి**
>
> ఆశావహమైన భవిష్యత్తు
> బాధను భరించే
> శక్తిని ప్రసాదిస్తుంది—
> రేపు నాది.
>
> —కలువకొలను సదానంద

ధాన్యమాలీ! ఆనాడు నా కామితానికి నీ తనువు అర్పించలేదన్న కక్షతో నీ ప్రేమను ఆసరాగా తీసుకుని శిక్షించాను. సృష్టిలో సమస్త కాలాలకు ఏ ఆడదానికి ఎదురు కాకూడని దురదృష్టకరమైన దుస్థితి నీకు కల్పించాను.

రాఘవేంద్రునితో అమీ తుమీ తేల్చుకుందుకు తుదిసారి రణస్థలికి పోతున్న ముహూర్తాన ఒక ఆడది నా గుండె తలుపు తట్టింది. ఆ వనితవు నీవే! అందుకే నిన్ను చూచేందుకు వచ్చాను" అన్నాడు లంకాపతి రుద్దరావణుడై. అతని సువిశాల నేత్రాలు అశ్రువారి పూరించిన కలశాల వలె తరళించినాయి.

ధాన్యమాలి విధాత చెక్కిన శిల్పంలా అయింది. ఆమె అంతర్లోకాలు విద్యుద్ఘాతానికి లోను అయినాయి. రవంత సేపు స్థాణువులా నిలిచిపోయిందామె.

జగద్విజేత అయిన అతని గుండె లోతుల్లో ఎక్కడో గాయమయింది. ఎంతటి త్రిలోక భయంకరులకయినా ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి దయనీయమైన స్థితి ఎదురవుతుంది. ఎంతటి కఠినులయినా ఏదో ఒక దురదృష్టకరమైన ఇటువంటి క్షణాన ఆడది ఓదార్చి లాలించవలసిన పసిబిడ్డలా అయిపోతాడు.

సృష్టిలో స్త్రీ పురుష సంబంధాలలో పరమాద్భుతమయిన విచిత్ర స్థితి ఇది.

అయితే అటువంటి దురదృష్ట ఘడియలు సమీపించాక లంకేశ్వరుడు తన దగ్గరకే వస్తాడని ధాన్యమాలి ఎన్నడూ ఊహించలేదు.

తుది క్షణంలో అతనిని ఊరడించి లాలించి సాగనంపవలసిన ఆడదిగా అతని మనసులో తనకొక ప్రత్యేకమయిన స్థానం వున్నదని ఆమెకు తెలియదు.

అది తెలిశాక ఆమె రాజీవపత్ర నేత్రాలు చెమ్మగిల్లాయి. పగడాల చెక్కిళ్ళు తడిసి చిత్తడి అయినాయి. పద్మరాగ వర్ణం పెదవులు రవంత ప్రకంపితాలు అయినాయి. ముల్లోకాలను జయించిన రావణుడు ఇప్పుడామెకు ముద్దుబిడ్డవలె అనిపించాడు.

"ప్రియతమా! రాక్షసేంద్రా! కార్ముకధారి అయిన రాఘవేంద్రుని ఇల్లాలిని అపహరించి తెచ్చినప్పుడే చెప్పాను కదా! వైదేహీ సమాహరణం నీ ప్రతిష్ఠకు భంగకరమవుతుందని. నీవు విన్నావా? ఇప్పుడు మహాబలుడయిన అతిబలుడు మరణించినాడు. నీ సోదరుడు కుంభకర్ణుడు రణస్థలిలో మేరుగిరి శిఖరంలా ఒరిగిపోయినాడు.




ఘుమ ఘుమ లాడే
కమ్మని వంటలకు
చక్కటి రుచి కొరకు
వంట నూనె
చౌక అనువుగాను, తిరిగి ఉపయోగించుటకు వీలుగాను, ప్లాస్టిక్ క్యాన్లలో మరియు డబ్బాలలో 1 కేజి, 2 కేజి, 5 కేజి మరియు 15 కేజీలలో దొరుకును.


JYOTI DOUBLE REFINED GROUNDNUT OIL
పసందైన వంటలకు చక్కటి నూనె
తయారు చేయువారు: ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ, కర్నూలు - 518 001

నూతన యవ్వనం పొందండి
సంతానవంతులు కండి!
చర్మవ్యాధులనుండి
విముక్తులు కండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స!
పోస్టు ద్వారా చికిత్స కలదు.
క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు *ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ – 521 301
ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540

మెరుపుతీగ మాయమయినట్టుగా మేఘనాథుడు విగత జీవి అయినాడు.

నీతోపాటు నాకు కూడా పుత్రశోకం కలిగించావు. కన్యాగర్భం నుంచి రసప్రయోగాలతో నీవు సృష్టించిన అతి బలుడు బ్రతికాడా? అంతా జరుగరానిదే జరిగింది.

ఒక బ్రతుకంతా ఎదురుచూచి ఇపుడు పుత్ర వియోగ దుఃఖంలో వున్న నా దగ్గర కెందుకు వచ్చావు? నీవు ఈ స్థితిలో అయినా నా దగ్గరకు రావడం ఆనందదాయకమే!

కాని పుత్రశోకంతో కడుపు మండిన దానను. దేనికోసం బ్రతుకంతా ఎదురుచూచినానో అది నీవిప్పుడు నాకు ప్రసాదించినా దాన్ని స్వీకరించగల స్థితిలో లేను" అని ఖండితంగా చెప్పేసింది ధాన్య మాలి.

రాక్షసేంద్రుడు ఖిన్నుడయినాడు. అయినా పట్టిన పట్టు విడువడం అతని సాంప్రదాయంలో అనాచారమే! అందుమంచి ఆమె తిరస్కారాన్ని మన్నించి తిరిగి పోలేదు.

అతని పట్టుదల తెలిసిన ఆమె నిస్సహాయంగా చూడసాగింది.

"గంధర్వ సుందరీ! బహుకాలంగా ఏ స్త్రీకి ఎదురు కాకూడని శిక్ష నీవు అనుభవించావు. నీకు, ప్రపంచానికి అలాగే అన్పించి వుండవచ్చు. కాని వాస్తవానికి నా దృష్టిలో అది నాకు నేనే విధించుకున్న శిక్ష! నిన్ను కామించిన నాటినుంచి కౌగిలిలోకి తీసుకోలేక పోయాను. ఆ కొరత తీర్చుకుందుకే వచ్చాను.

రణభూమిలో రాఘవునితో అమీతుమీ తేల్చు కుందుకు పోతున్నాను. తిరిగి వస్తే నీవు అదృష్టవంతు రాలవు. రాకుంటే ఇప్పుడు నే నిచ్చే అనుభవాన్ని జీవిత మంతా స్మరించు" అంటూ ఆమెకోసం చేయి చాచి నాడు లంకేశ్వరుడు.

మినుములు రాసి పోసినట్టు కన్పిస్తున్న ఆ మహా మూర్తిని చూచి గంధర్వ సుందరి అయిన ధాన్యమాలి తృళ్ళిపడింది.

"రక్షోగణాధ్యక్షా! ఇది అశుభాన్ని సూచించే అనా చారమయ్యా! నీ విప్పుడు అగ్నిసాక్షిగా యుద్ధ కంకణాన్ని ధరించి వున్నావు. యుద్ధ పరిసమాప్తి అయి తిరిగి అగ్నిసాక్షిగా ఆ కంకణాన్ని పరిత్యాగం చేసేంతవరకు బ్రహ్మచర్యం పాటించాలి. యుద్ధ కంకణ దీక్షాబద్ధుడ వయి వున్నంతకాలం ఆడదాన్ని తాకకూడదు. అలా చేస్తే యుద్ధంలో పరాజితులవుతారని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అకాలంలో ఇటువంటి అవాంఛితా లయిన మనోవృత్తులు నీకెందుకు కలుగుతాయి.

ఈ విపరీతమయిన కామనను జయించు. యుద్ధ రంగానికి వెళ్ళిరా!" అంటూ తిరస్కరించిందామె.

కాని రాక్షసేంద్రుడు రవంత అయినా ఆ మాట లను పట్టించుకోలేదు సరికదా అశుభాన్ని గణించక బ్రహ్మచర్యానికి విరుద్ధంగా ఆమె చెయ్యి పట్టి లాగాడు.

ఆమె చిరకాల వాంఛితం ఆ క్షణంలో నెరవేరింది. కాని ధాన్యమాలి శోకభారం అధికాధికమయింది.

రసప్రయోగంతో శస్త్రచికిత్సలతో తన గర్భం నుంచి వచ్చిన శిశువు అతికాయుడు మరణించాడు. ఇప్పుడు తన ప్రియతముడయిన పురుషుడు అమంగళ కరంగా అనాచారానికి సంసిద్ధుడయినాడు. శాస్త్ర ఘోషను అతడు లెక్కించలేదు.

"రావణుని మనసులో ఏ ఆలోచనా తరంగాలు లేచినాయో అవే లంకానగరంలో సిద్ధాంతాలు" అని బుధులు చెప్పాడు రావణుడు. తాను సంకల్పించిన కార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేశాడు. ధాన్యమాలి చిరకాల వాంఛ తీరింది. అగ్నిసాక్షిగా రాక్షసేంద్రుడు ధరించిన యుద్ధ కంకణ దీక్ష అమంగళమయింది.

ఫలితంగా అతడు యుద్ధరంగానికి బలి అయినాడు.

ఒక ఉద్యమ స్ఫూర్తితో బహుకాలం నడిచిన రాజు చరిత్ర కార్ముకధారి అయిన రాఘవేంద్రుని శరధాటికి సమాప్త మయింది.

రాక్షసరాజు గతించినాడన్న వార్త సముద్రతీర సైకతాల మీద ఒంటరిగా తిరుగాడుతున్న ధాన్యమాలికి వినిపించింది.

మోదమో, విషాదమో అర్థం కాకుండా ఆమె పద్మరాగ వర్ణం పెదవులు విచిత్రంగా ఒంపు తిరిగాయి. శూన్య దృక్కులు సముద్ర ఫేనంలో గుచ్చుకున్నాయి.




## బాలకృష్ణశర్మ

ఉత్తరప్రదేశ్‌కు చెందిన బరేలీ జైలు అది-

అధికారులు జైలు చుట్టూ కాపలాను ఎంతో కట్టుదిట్టం చేశారు. బయటి వార్తలను జైలులోనికి వెళ్ళకుండా, లోపలి సమాచారాన్ని బయటికి వెళ్లకుండా ఎంతో జాగ్రత్త వహిస్తున్నారు. జైల్లో వున్న స్వాతంత్ర్య సమరయోధులు ఏం తక్కువ తిన్నారు కనుక!

ఒక జైలు వార్డర్‌తో మంచి స్నేహం చేసుకున్నారు మన స్వాతంత్ర్య సమరయోధులు. అతను రోజూ ఒక విఫాను ఎంతో రహస్యంగా బయటి నుంచి తెచ్చి జైల్లో వున్న స్వాతంత్ర్య సమరయోధులకు అందించేవాడు. అలాగే జైలులోపలి విషయాల్ని బయటికి చేరవేసేవాడు. అందుకా వార్డర్ ప్రతివిఫాకు ఇరవై రూపాయిలు తీసుకునే వాడు.

వార్డర్ ఎంతో రహస్యంగా తెచ్చి యిచ్చిన కాగితాన్ని తెరిచి చదువు కుంటున్నాడొక స్వాతంత్ర్య సమరయోధుడు. ఇది గమనించిన జైలర్ ఆ స్వాతంత్ర్య సమర యోధుని పైకి లంఘించాడు. కాని ఆ యోధుడు ఎంతో నేర్పుతో తప్పించుకుని మరుగు దొడ్డిలోకి పరుగెత్తుకొని పోయాడు. గడియవేసుకున్నాడు. సమాచారాన్నంత గబగబా చదువుకొని ఆ కాగితాన్ని నమిలి మింగివేశాడు. ఆ తరువాత తలుపు తెరచుకొని బయటికి వచ్చాడు.

మరుగుదొడ్డినీ అంతా సోదా చేసారు. వారికేమీ కనిపించలేదు. ఎంత ప్రయత్నించినా ఆ యోధుడు ఏమీ చెప్పలేదు—

ఇక ఆ తరువాత హింసాత్మక చర్యలు వుండనే వున్నాయి. అయినా అతడు సమాచారాన్ని ఎంతమాత్రం బయటపెట్టలేదు.

1930 నాటికే భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఊరేగింపులు, సమావేశాలు జోరుగా జరుపసాగారు. అలా 1932 వరకు ఉద్యమం ఉధృతంగా కొనసాగింది.

ఇక లార్డ్ విల్లింగ్టన్ ఆర్డినెన్స్‌ల ద్వారా పరిపాలనను కొనసాగించ సాగాడు. అంతటా 144వ సెక్షన్ విధించింది బ్రిటిష్ ప్రభుత్వం. సమావేశాలకు సమాప్తం పలికింది. ఊరేగింపులను నిషేధించింది. ఇక సమాచార పత్రాలు కంటికి కనిపించకుండా పోయాయి.

అందుకే ఆనాడు మన స్వాతంత్ర్య సమరయోధులు ముఖ్యమైన సమాచారాన్ని సైక్లోస్టైలు చేసి అతి రహస్యంగా పంపిణీ చేసేవారు. ఒక్కొక్కసారి సమాచారం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరడానికి పదిహేను రోజులు కూడా పట్టేదంటే అతిశయోక్తి కాదు.

ఆనాడు కాంగ్రెస్ కార్యకర్తలు సమాచారాన్ని అందించడానికి ఎన్నో ఉపాయాలు పన్నారు. ఎంతో కష్టపడ్డారు. ఎన్నో కష్టాలను కొని తెచ్చుకున్నారు.

బరేలీ జైలులో పడ్డ పండిత బాలకృష్ణశర్మ, పురుషోత్తందాస్ టాండన్, బాబా సంపూర్ణానంద, రఫీ అహమద్ కిద్వాయి సమాచారాన్ని సేకరించడానికి ప్రాణాలు కూడా లెక్క చెయ్యలేదు ఆనాడు.

—ఎ.పండరినాథ్